# విన్నవించుకోనా చిన్నకోరికా...

**-కొత్తపల్లి ఉదయబాబు**

తెల్లవారుజామున నాలుగు గంటలైంది. నిశ్శబ్ద యాగం జరుగుతున్న ఆ గదిలోని ప్రశాంతతని భగ్నం చేస్తూ టీపాయ్ మీద సెల్ మోగింది.

అంతవరకు రగ్గు లోపల వెచ్చగా కునుకుతీస్తున్న నాలుగు చేతులలో ఒక చెయ్యి ఒరలోంచి దూసుకువచ్చిన కత్తిలా బయటకు వచ్చి ఒక్క క్షణం టీపాయ్ మీద ఉన్న సెల్‌ని పిల్లికూన ఎగిరి ఒక్క ఉదుటున ఎలుక పిల్లను పట్టుకున్న తీరున చేజిక్కించుకుని చెవిదగ్గర పెట్టుకున్నాక బద్ధకంగా "హలో" అంది ఆ చెయ్యి తాలూకు మానవ స్వరం.

విషయం వింటూనే రగ్గు తొలగించి బెడ్‌లైట్ కాంతిలో మంచం దిగిన ఆ ఆకారం తాను ఏ స్థితిలో ఉన్నదీ పట్టించుకోకుండా అదే 'ఏకాగ్రత'తో ఫోన్‌లో విషయాన్ని వినసాగింది.

ఆ ఆకారాన్ని 'అలా' లోపల ఉన్న మరో ఆకారం చూస్తే ఆ తెల్లవారుజాము వేళ మరో రతీ మన్మథ ప్రణయానుభావం ఆ గది చరిత్రలో జత చేరేది.

ఫోన్ మాట్లాడడం పూర్తయ్యాక దాన్ని ఆఫ్ చేసి టీపాయ్ మీద పెట్టాక ఒక్క క్షణం పట్టిన చెమటలు ఆరడానికా అన్నట్లు నడుమున చేతులు పెట్టుకుని నిలబడిందా ఆకారం.

శరీరానికి చల్లగా ఫాన్ గాలి తగులుతుంటే హఠాత్తుగా పెరిగిన ఉద్వేగం మనసు నిలవనీయక పోవడం అప్పుడు చూసుకున్నాడతను ఆదిమ మానవుని లాంటి తన ఆకారాన్ని.

చటుక్కున రగ్గులోకి చెయిపోనిచ్చి లుంగీ కోసం వెతికాడతను. కానీ నేలమీద కాలికి తగిలిందది. దాన్ని శరీరానికి చుట్టబెట్టుకున్నాడు.

'ఇక పడుకుంటే లాభం లేదు. ఈ వేళ ఆదివారం. ఎలాగైనా ఆ 'అనుభవాన్ని' రుచి చూసేయాలి. ఇన్‌డోర్ వర్కులో తనెంత పెర్‌ఫెక్టో తనకు తెలుసు.

అలాగే ఔట్ డోర్ వర్కులో కూడా తనెంత పెర్‌ఫెక్ట్ అయినదీ నిరూపించుకోవాలి. ఎలా? తను చెప్పకుండా వెళ్తే నీలిమ ఫీలవుతుందా?

క్రొత్తగా పెళ్లయి ఆరునెలలు కూడా కాలేదు. పెళ్లికి ముందు చాలాసార్లు ఔట్‌డోర్ వెళ్లినా 'పని' జరగలేదు. ఈవేళ కోరి అవకాశం వచ్చినపుడు ఉపయోగించుకోకపోవడం తన 'మగ'తనానికే అవమానం.

అనవసరంగా బయటకు తిరగడం నీలిమకు ఇష్టం ఉండదు. అందుకని ఈసారి చెప్పకుండానే వెళ్లి ఆ 'అనుభవం' సొంతం చేసుకోవాలి. అవును! చెప్పకూడదు! చెబితే నీలిమ వెళ్లనివ్వదు సరికదా నానా రాద్ధాంతం చేస్తుంది. వచ్చాక అసలు సంగతి చెప్పకుండా సాధ్యమైనంత వరకూ తన 'అల్లరి'తో మళ్లీ 'మూడ్'లోకి తెచ్చేసుకోవాలి. అవును! ఎట్టి పరిస్థితులలోనూ ఆ 'అనుభవం' తనతో చెప్పుకోలేనిది.

అయినా ఆదివారం ఇంట్లో తనతో గడపకుండా మరో 'అనుభవం' కోసం మగాడు బయటకు పోతుంటే ఏ ఆడది భరించగలదు?

అందునా నీలిమ! నీలిమ ఒక్క మాట వదిలిందంటే చాలు! కొమ్ములు తిరిగిన కోడెగిత్తలాంటి ఏ మగాడైనా సరే 'జీవచ్ఛవం' అయిపోవాల్సిందే. అసలు 'మగాడి'గా మనం ఎందుకు పుట్టామా అని తలకొట్టుకు చావాల్సిందే. అందుకే నీలిమకు ఎట్టి పరిస్థితులలోనూ చెప్పకూడదు. తను చెప్పక పోతే ఆమెకు తెలిసే అవకాశమే లేదు'

ఒక స్థిర నిర్ణయానికి వచ్చిన వాడిలా ముందుకు కదిలి ఎటాచ్డ్ బాత్‌రూమ్‌లోకి దూరాడు అతను.

హఠాత్తుగా మెలకువ వచ్చిన నీలిమకి ఒక్క క్షణం తన ప్రక్కన ప్రభాస్ లేకపోవడంతో భయం వేసింది.

బాత్‌రూమ్‌లోంచి నీళ్ల శబ్దం వినిపిస్తోంది.

మూడు రాత్రుల అనుభవాన్ని ఒక్క రాత్రే రుచి చూపించి ఒంటిని తాను ఏ బ్యూటీ క్లినిక్‌కూ వెళ్లి 'మసాజ్' చేయించుకోవాల్సిన అవసరం లేకుండా, ఎప్పుడూ రక్తప్రసరణ సజావుగా జరిగి శరీరం తన బిగువును ఏమాత్రం సడలనీయకుండా చేయడంలోనూ, చేయించుకోవడంలోనూ అతని తర్వాతే ఎవరైనా.

ఆడదాని బాడీ లాంగ్వేజీ తెలుసుకునే ప్రయత్నం చేసే మగవాళ్లు చాలా తక్కువ! అలాగే మగవాడి బాడీ లాంగ్వేజీని తెలుసుకునే అవకాశం లేని ఆడవాళ్ల సంఖ్య కూడా చాలా చాలా తక్కువే. కానీ ప్రభాస్ తనకి ముందు నేర్పింది అతని బాడీ లాంగ్వేజీ.

అందులో తను పరిపూర్ణురాలయ్యాక అతనిని తనను గురించి తెలుసుకోవడం చాలా తేలిక కావడమే కాదు. కింగ్ ఆఫ్ కింగ్స్ అయిపోయాడతను.

పెళ్లయిన ఈ ఆరు నెలల్లో అతనితో తన ప్రతీ క్షణపు అనుభవం మనో ముద్రితమే. ఆ మానస గ్రంథంలో మధ్యమధ్యలో మరిచిపోలేని, మరపురాని ఛాయాచిత్రాలు. అతడు ఏ పనిచేసినా అందులో దేశరక్షణకు కంకణబద్ధుడైన సైనికుని లక్ష్యం ప్రతిఫలిస్తుంది.

అంతటి ఏకాగ్రతతో చేసే అతని 'పనితనం' అంటే తనకు వల్లమాలిన ఇష్టం.

ఎప్పుడూ ఆరు దాటినా లేవని అతను ఇంత ప్రొద్దుటే లేవడం ఆమెకు ఆశ్చర్యమేసింది. అయితే ఇతనికి 'ఎర్లీ టు బెడ్ - ఎర్లీ టు రైజ్' గుడ్ హేబిట్ నేర్పడం చాలా తేలికే. రాత్రి నిద్ర చాలని తన లాంటి వారు పగలు కునుకు వేసే అవకాశం ఉంది. కానీ తన క్రింద అరవై మంది ఆఫీసర్లకు సూచనలిస్తూ పని చేయించాలంటే ఎంతటి ఏకాగ్రత కావాలి మగవాడికి?

పగలల్లా ఆఫీసులో శ్రమించే అతను సాయంత్రం ఇంటికి రాగానే తను నవ్వుతూ ఎదురెళ్లి టీ ఇచ్చి, అతను స్నానం చేసి భోజనం అయిన అరగంటలో నైట్ డ్యూటీలో ప్రవేశించే సిన్సియర్ 'వాచ్‌మెన్'లా మారిపోతాడు. అదే అతని ప్రత్యేకత!

అయినా ఈవేళ ఆదివారం కదా! ఇంత ఉదయమే ఎక్కడికబ్బా!

ప్రభు తన దగ్గర ఏదీ దాచడు. చెప్పాల్సిన విషయమైతే అతనే చెప్తాడు. అతడు ఎపుడు ఎక్కడకు వెళ్లినా ప్రశ్నించదు. ఎందుకంటే అతను ఏ పని చేయడానికి బయటకు వెళ్లినా అది పూర్తయ్యాక అరక్షణం బయట గడపడు. కుదరదు కాబట్టి గానీ ఇంట్లో ఉన్నంతసేపు తనని అతని 'కౌగిలి'లో ఉంచుకోవడమే అతనికి అత్యంత ఇష్టమైన విషయం.

"నీ నులివెచ్చులిదనమే నా జీవన్ టోన్'' అంటూ ఎడ్వర్‌టైజ్‌మెంట్‌లోలా అతను ఫోజిస్తుంటే తను నవ్వు ఆపుకోలేకపోతుంది.

నిజమే. ఏ నవ దంపతులకైనా అలాంటి అనుభూతుల పర్వమే నిజమైన జీవశక్తి.

ఆమె ఆలోచనలకు అంతరాయం కలుగజేస్తూ బాత్‌రూమ్ తలుపు తెరుచుకుంది. ఏనాడూ వేడినీళ్లతో తప్ప స్నానం చేయని అతను తలారా చన్నీళ్ల స్నానం చేసి 'వేడి'ని గుర్తించి పట్టబోయే కొదమ సింహపు చూపుతో అద్దం ముందు నిలబడి తల తుడుచుకుంటుంటే విస్తుపోయిన నీలిమ ఇంకా అతన్ని అనేక 'రకాలు'గా చూసుకోవాలనే ఆశతో రగ్గులో నుంచి అతనిని గమనించసాగింది.

మరేమాత్రం ఆలస్యం చేయకుండా రెడీ అయిపోయాడు ప్రభాస్ మరో అయిదు నిముషాలలో. సెల్ తీసి జేబులో వేసుకోబోయి ఒక్క క్షణం ఆలోచించి యధాస్థానంలో ఉంచేశాడు.

నీలిమను లేపుదామా వద్దా అన్నట్టు ఒక్క క్షణం అలాగే నిలబడి చూసి వద్దనుకుని బయల్దేరబోయాడు.

అప్పుడు వచ్చింది సరిగ్గా నీలిమకు చిలిపి ఆలోచన!

'తను మంచి పనిలో ఉన్నప్పుడు 'నీలిమా' అంటూ హఠాత్తుగా పిలిచి ఏదో ఒక 'కొంటె' పని చేసి చేసి ఏడిపించడంలో 'ఘనాపాటి' అయిన ఈ పెద్ద మనిషి పని ఇప్పుడు చెబుతాను' అనుకుందామె.

అనుకున్నదే తడవుగా రగ్గు తొలగించి వెనుదిరగబోయిన అతని చేయి పట్టుకుని అతను ఊహించనంత వేగంగా "గుడ్ మాణింగ్ డాళింగ్'' అంటూ మీదకు బలంగా లాక్కుంది నీలిమ.

అప్పటి వరకు రగ్గు క్రింది భోగి పిడకల సెగలా ఉన్న ఆమెను వెచ్చదనం అతనిలో ప్రేరణ కలిగించింది. తమకంతో ఆమె మెడ ఒంపులో చుంబిస్తూ ఆ ప్రాంతమంతా కలియతిరగసాగాడు.


"నేనింకా ముఖం కడుక్కోలేదు ప్రభూ!'' కూల్‌గా అందామె అతని ముఖాన్ని రెండు చేతులతో పట్టుకుని.

మచ్చలేని జాబిల్లిలా ఉన్న అతని ముఖబింబాన్ని అలాగే చూస్తూ ఉండిపోయింది.

"నామాట నాకే అప్పగిస్తున్నావు కదూ నీలూ! సరే! వచ్చాక నీ పని చెబుతాను'' అంటూ లేవబోతూ ఆమె నాభిని గాఢంగా చుంబించాడతను గది ప్రతిధ్వనించేలా!

"ఎపుడూ లేనిది అబ్బాయిగారు ఇంత ప్రొద్దుటే లేచి...''

"పని మీద వెళ్తున్నాను నీలూ! శివ ఫోన్ చేశాడు.'' అన్నాడతను నెమ్మదిగా లేచి ఇన్‌షర్ట్ సర్దుకుంటూ.





## రాణీ లెక్చర్లు

'సినిమా వేరు జీవితం వేరు' ఈ మాట అంటోంది ఎవరో కాదండోయ్? రాణీముఖర్జీ. సినిమాల కోసం రకరకాల డిజైన్లున్న దుస్తుల్ని ధరించినంత మాత్రాన వాస్తవిక జీవితంలో కూడా అలాంటివే ధరించాలని లేదంటోంది. 'ఏ దుస్తులు ధరించినా మనకి కంఫర్టబుల్‌గా ఉండాలి. ఫ్యాషన్ దుస్తులంటే నాకంత ఇంట్రెస్ట్ లేదు. ఏదో నా ఇమేజ్‌కి తగినట్టుగా నా లైఫ్ స్టయిల్ ఉంటుంది. ఇప్పుడు ఫ్యాషన్ ట్రెండ్ మారిపోయింది. అందరుతారలూ ఫ్యాషన్‌దుస్తులకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. జీన్స్ వేసుకున్నా, టీషర్ట్‌లు ధరించినా, శారీలో కన్పించినా మన వ్యక్తిత్వం పెరగాలి గానీ తగ్గకూడదు' అని చిన్నసైజ్ లెక్చర్ ఇచ్చింది రాణీ.

"వంట చేసి ఉంచనా! ఇద్దరికీ!..."

"చేసెయ్!"

"మరి భోజనానికి వచ్చేస్తారుగా!"

"ప్లీజ్ నీలూ! నన్ను వదలవా!..."

"ఆఫీస్‌కు వెళ్లబోతూ సినిమా హీరో, హీరోయిన్‌ని స్తంభం చాటుకు తెసుకెళ్లి ఒక్కటిస్తాడే! అదే... అది ఒకటి నాకివ్వరూ!"

"నేను రెడీ!..." అన్నాడతను చేతులు చాచి.

"నేనింకా బ్రష్ చేసుకోలేదుగా" స్టయిల్‌గా అంది నీలిమ.

"నేను వెళ్లాలి! ప్లీజ్ నీలూ!..." గారం గునుస్తూ అన్నాడు ప్రభాస్.

"ప్లీజ్ ప్రభూ!" అంతే గారంగా అంటూ "ఫైవ్ మినిట్స్‌లో వచ్చేస్తాను ప్లీజ్!" అంటూ బాత్‌రూమ్‌లో దూరింది నీలిమ!

నీలిమ తిరిగి వచ్చి నిశ్చేష్టురాలైపోయింది.

ప్రభాస్ వెళ్లిపోయాడు. గదిలో లేడు.

'పెళ్లయ్యాక మొదటిసారి తనతో చెప్పకుండా! అదీ ఆదివారం...

ఒంటరిగా... డ్యూటీకి కూడా కాకుండా...ఎక్కడకి వెళ్లినట్లు?

తను అతనిని అడగలేదంటే అతనిమీద తన నమ్మకం అలాంటిది.

కానీ తనైనా చెప్పవచ్చు కదా!' అనుకోకుండా ఆమె దృష్టి 'సెల్' మీద పడింది. 'కావాలనే' దానిని పట్టుకెళ్లలేదు. 'తనకు తెలియకుండా ఏదైనా జరుగుతోందా? లేదా తను డిస్టర్బ్ చెయ్యకూడదనా!'


పెళ్లయిన మొదటిసారి ఆమె కళ్లు ఆర్ద్రమయ్యాయి!

ఆలోచిస్తూ అలాగే కూలబడిపోయింది కాట్ మీద!

★★★

నీలిమకు క్షణమొక యుగంగా గడవసాగింది. ప్రభాస్ వెళ్లిపోయిన దగ్గర నుంచి లేచి కాఫీ కలుపుకుని తాగాలని కూడా అనిపించలేదు.

అతను లేచిన దగ్గర నుంచి తన వెనకాలే ఉంటూ ఏదో జోక్ చెప్పి నవ్విస్తూ మధ్యలో ఓ కొంటె పని చేసి అల్లరి చేస్తూ ఏ చెయ్యో తెగిందని నాటకమాడి తను హడావుడి పడుతుంటే చూసి పకపకా నవ్వుతూ ఇల్లంతా ప్రతిధ్వనించేలా కోతివేషాలేస్తుంటే తను అన్ని పనులూ పూర్తి చేసుకోవడం అలవాటు.




ప్రతీ అల్లరి చేష్టకు ఓ ఫోటో జ్ఞాపకం బహుమతి.

రకరకాల వేషాలు వేయడంలో తనకు తానే సాటి.

రెండు నిమిషాలలో రౌడీలా, మరో రెండు నిమిషాలలో ఇందిరాగాంధీలా, మరో రెండు నిమిషాలలో ఏసుక్రీస్తులా చిన్న చిన్న మార్పులతో ఆయా వ్యక్తులను తలపించడంలో ఆతను కడు నేర్పరి.

ఒక్కోసారి షార్ట్ బొందు ఎక్కించి పెట్టమనే చంటిపిల్లాడిలా గారం చేయడంతో పాటు మరొకసారి పంచె, కండువాతో మానుగారిలా హుంకరించడం వరకూ ఎన్నో విధాలుగా తనను మురిపించిన అతను ఈ వేళ ఇలా ఇంట్లో లేకపోవడంతో ఏం చేయాలో తోచలేదు నీలిమకు.

పది దాటే లోగానే అతను 'శివ'తో పాటు భోజనానికి వచ్చేస్తాడేమోననే ఉద్దేశంతో తనకెంతో ఇష్టమైన 'పాప్' సాంగ్స్ వింటూనే వంట పూర్తి చేసింది నీలిమ.

టీవీ ఆన్ చేసింది.

ఎక్కడ చూసినా పిచ్చి సినిమాల గోల - అది అభిమానం కాదు. పిచ్చి - ఆ సినిమా ప్రకటనలకు అంతులేదు.

ఏ ఛానల్‌లోనైనా ఉదయం లేస్తూనే గంటసేపు ప్రభాత సేవ. తరువాత ఇరవై గంటల పాటు సినిమాల గోల.

ఈ మధ్య ప్రతీ డైలాగ్‌ను రెండుసార్లు రికార్డు చేసి మెదడులోంచి నరాల చివరి దాకా పాకేలా పిచ్చెక్కించేస్తున్నారు.

దైవానికి ప్రశాంతంగా రెండు నిమిషాలు కూడా నమస్కరించుకుందామంటే లేదు. మనింట్లో టీవీ కట్టేసినా ప్రక్కవాళ్ల టీవీగాని, ప్రశాంతంగా ఉన్న కాలనీలో ఎదురుగా ఉన్న టీవీగానీ అలా వాగుతూనే ఉంటుంది. అదే ఒకటికి పదిసార్లు హోరెత్తించేయడం వల్ల చెవిలో జోరీగలా వద్దనుకున్నా అవే తిరుగుతుంటాయి. ఇక భరించలేక టీవీ ఆఫ్ చేసింది నీలిమ.

అసలు ప్రభాస్ ఎక్కడకి వెళ్లి ఉంటాడు?

టైం చూసింది. పన్నెండు దాటింది.

ప్రభాస్ రాలేదు. నీలిమకి ఆకలిలేక అన్నం తినలేదు.

లేచి ఆఫీసుకు ఫోన్ చేసింది. రింగవుతోంది.

'ఉహు! తన పిచ్చిగాని ఆదివారం ఆఫీసులో ఎవరుంటారు?'

రింగ్ కట్ అయి, డయల్ టోన్ వచ్చింది.

తెలుసున్న ఫ్రెండ్స్ ఇళ్లకు ఫోన్ చేసి కాసేపు కబుర్లు చెప్పింది.

వాళ్లు అవీ ఇవీ మాట్లాడుతూనే "ఫలానా సీరియల్‌లో ఫలానా ఎపిసోడ్ చూశారా! నేను మిస్స

య్యాను. ఏమయిందో మీరు చూస్తే చెప్పరా?'' అని అంతా అంటుంటే 'వెధవ టీవీ సీరియళ్ల గోల' అంటూ నుదురు కొట్టుకుంది నీలిమ.

పోనీ 'శివ' అన్నయ్య ఇంటికి ఫోన్ చేస్తే అతని భార్య ముందు లోకువైపోతాననే భయం. అయినా 'విషయం' తెలుసుకోవడం కోసం 'శివ' ఇంటికి ఫోన్ చేసింది.

"ఆయన ఉదయమే వెళ్లిపోయారండి. ఎక్కడికి వెళ్లినా మా వారు నాతో చెప్పరు నీలిమా! నేను కూడా అడగను. ప్రతీ చిన్న విషయంలోనూ మనం వారిని ప్రశ్నిస్తే వారికి చిరాకు పుట్టి ఇంటికే రావడం మానేస్తారని బామ్మ చెప్పేది.

కొన్ని విషయాలలో చూసి చూడనట్టు పోవడమే మంచిది. ఎలాంటి మగాడైనా సంసారం అనేది ఉంటే మాత్రం రాత్రి ఏదో వేళకైనా కొంప చేరతాడు.

అతని గురించి మనం కడుపు కాల్చుకునే కన్నా ముందు మన కడుపు కింత తింటే వాడికి పెట్టడానికి, లేదా వాడి చేత తన్నులు తిని ఏడవడానికైనా ఓపిక ఉండాలి కదమ్మా! మీ వారు, మా వారూ మంచివాళ్లే అనుకో...'' అంటూ ఏదో చెప్పబోతుంటే లైన్ కట్ అయినట్టు ఫోన్ కట్ చేసేసింది నీలిమ.

'పొరపాటున ఫోన్ చేస్తే చాలు! జీవితం అంటే ఇంత భయంకరంగా చిత్రించే వాళ్లు కూడా ఉంటారన్న మాట'

రెండు దాటింది. ప్రభాస్ రాలేదు. నీలిమ భోజనం చేయలేదు.

ఫ్రిజ్‌లో నీళ్లు తాగి మంచం మీద వాలిపోయింది.

సాయంత్రం నాలుగు, ఆరు కూడా దాటింది.

ప్రభాస్ రాలేదు. నీలిమ లేచి అల్లం వేసిన టీ చేసుకుని సిప్ చేయసాగింది.

సెలవురోజున ఎపుడూ అతడు తనని ఒంటరిగా విడిచి ఉండలేదు.

ఏమిటో అంతా శూన్యంగా అనిపించింది నీలిమకు.

అతను కేవలం కొన్ని గంటలు లేకపోతేనే ఇలా ఉంది తన పరిస్థితి. నిజంగా అతనికేదయినా అయితే!

ఆ భయంకర ఆలోచనకే ఆమె ఆపాదమస్తకమూ వణికిపోయింది.

కళ్లల్లో గిర్రున నీళ్లు తిరిగి బుగ్గల వెంట జల జలా రాలిపోయాయి.

మనిషి అధైర్య పడినా, కళ్ల నీళ్లు పెట్టుకున్నా చేతకానితనంగా భావిస్తాడు ప్రభాస్. అలాంటి సమయంలో ధైర్యంగా ఉండడం కోసం, సంయమనంతో ఆలోచించడం కోసం వివేకానందుని జీవిత చరిత్ర చదవడం అలవాటు చేశాడు.

టీ తాగడం పూర్తయ్యాక ఆ పుస్తకం చదువుతూ ఉండిపోయింది నీలిమ!

సుమారు రాత్రి ఎనిమిదిన్నర అవుతుండగా ప్రభాస్, శివ వచ్చారు.

శివ వెంటనే వెళ్లిపోయాడు.

అతన్ని వెళ్లనిస్తూనే ప్రభాస్‌ని బల్లిలా కరుచుకుపోయి వెక్కి వెక్కి ఏడవసాగింది నీలిమ!

"ఏయ్! నీలూ ఏమిటిది? ఏమైనా అశుభవార్త విన్నావా ఏమిటి?'' ప్రభాస్ చలించిపోయాడు.

"మన పెళ్లయ్యాక అమ్మ, నాన్నలని కూడా గుర్తుచేసుకోవలసిన అవసరం లేనంతగా నన్ను హిప్నటైజ్ చేసేసి ఇపుడు ఏం జరిగిందని అడుగుతున్నావా!''

"చూడు! ఇపుడు ఏం జరిగిందని కన్నీళ్లు పెట్టుకున్నావు? నేను బాగా ఉన్నాననా! ఉండకూడదనా!'' సీరియస్‌గా అడిగిన ఆ మాటకు ఆమె వెంటనే కళ్లు తుడుచుకుని ఒక చేత్తో అతని నోరు మూసింది నీలిమ.

"పొరపాటునైనా అలా అనకు ప్రభూ! నువ్వు లేకపోతే నేను అరక్షణం బ్రతకలేను''

ఆ చేతిని సున్నితంగా తప్పిస్తూ ఆమె నడుం చుట్టూ చేతులు వేసి అడిగాడు ప్రభాస్.

"నువు లేకుంటే నేను అరక్షణం బ్రతకగలనా! ఆడది అకారణంగానే కాదు సకారణంగా కంట తడి పెట్టినా అది మగవాడి అభివృద్ధికి అపశ్రుతి అవుతుంది.

ఒక మగవాడి విజయానికి ఆడది వెన్నుతట్టి ప్రోత్సహించాలి గానీ ఇలా కంట తడిపెట్టకూడదు. నా పరోక్షంలో నువ్వు నాగురించే ఆలోచిస్తూ ఉంటావని నాకు తెలుసు. సరేగాని ఆకలేస్తోంది అన్నం పెడతావా!'' అన్నాడతను ఆమె బుగ్గకు తన పెదవులాన్చుతూ.

"అలాగే! మీరు వచ్చేశారు నాకదే చాలు. స్నానం చేసి రండి. ప్రొద్దుట నుంచి నేనూ ఏమీ తినలేదు. నాకు ఆకలేస్తోంది'' అతనింకా పట్టు బిగించబోతే బలంగా అతని నుండి విడివడి కిచెన్ లోకి పారిపోయింది నీలిమ.

***

ప్రక్కమీద వాలుతూనే తనను హత్తుకుపోయేం ఆమె అటు తిరిగి పడుకోవడంతో ఆశ్చర్యపోయాడు ప్రభాస్.

ఆమె నడుము మీద చెయి వేసి "సున్నితంగా నొక్కుతూ "ఇంకా


## జిమ్‌లో కొరడా దెబ్బలు

న్యూయార్క్‌లోని విక్టోరియాలో నడిపే ఓ జిమ్‌కు వెళ్తే చాలు ఎంత స్థూలకాయులైనా ఓ పదిరోజుల్లో నాలుగైదు కేజీలు తగ్గాల్సిందే! జిమ్‌లో ఎక్సర్‌సైజ్‌లు ఎవరు సరిగ్గా చేయకపోయినా కొరడా దెబ్బలే గతి. ఈ జిమ్ నిర్వాహకురాలు విక్టోరియా చెప్పిన దానికి ఎదురుచెబితే ఊరుకోదు. మరిన్ని కొరడా దెబ్బలు వేస్తుంది. అందంగా ఉండే విక్టోరియా అందర్నీ ఇలా హింసించడం బాధాకరమే అయినా ప్రజలు ఈ జిమ్‌కు వెళ్లడానికే మొగ్గు చూపుతున్నారు. పైగా దీనిలో సీటు దొరకాలంటే వెయిటింగ్ లిస్ట్ కూడానూ. 'నాకోసం ఈమాత్రం చెయ్యలేరా?' అంటూ ఈమె మగ క్లయింట్స్‌ను రెచ్చగొడుతుందిట కూడానూ. అలా అని తనని తాకడానికి కూడా ఇష్టపడదీమె. చిత్రంగా ఉంది కదూ!

## రియల్ స్పైడర్‌మాన్

మనం ఓ పదిమెట్లు ఎక్కేటప్పటికే బాగా ఆయాసపడిపోతాం. కానీ పారిస్‌లో అలియన్ రాబర్ట్ అనే వ్యక్తి స్పైడర్‌మాన్ డ్రెస్ వేసుకుని అత్యంత ఎక్కువ అంతస్థులున్న భవనాన్ని అవలీలగా ఎక్కేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇలా ఎక్కడానికి ముందుగా పర్మిషన్ తీసుకోవాలన్నా వినడంలేదు ఇతను. ముందు చెప్తే తనని పోలీసులు ఎక్కడ పట్టుకుంటారోనని చెప్పకుండా ఎక్కేస్తున్నాడు. టోక్యోలోని షింజ్ కేటవర్, ఈఫిల్‌టవర్, గోల్డెన్‌గేట్ లాంటివన్నీ ఇప్పటికే ఎక్కేసి రికార్డు సృష్టించాడు. ఇతని ఆగడాల్ని ఎలా అరికట్టాలో మాత్రం పోలీసు వాళ్లకు తెలియడం లేదుట. ఎత్తయిన బిల్డింగ్ కనిపిస్తే చాలు బల్లిలా పాక్కుంటూ వెళ్లిపోతాడు.

-శశి





## కొత్త వ్యాపకం

బాలీవుడ్, టాలీవుడ్‌లో నటిస్తూ బిజీగా ఉన్న తారలకిప్పుడు మరో ఆటవిడుపు దొరికింది. బుల్లితెర మీద కూడా వారి హవా నడుస్తోంది. ఒకప్పటి అందాలతార శ్రీదేవి, ఇప్పుడు బాలీవుడ్‌లో నెంబర్‌వన్‌గా ఉన్న కరిష్మా టీవీ సీరియల్స్‌తో బిజీగా ఉంటే రవీనాటాండన్ కూడా తానేమీ తక్కువకాదంటోంది. బెంగాలీ దర్శకుడు రీతూపర్ణ్‌ఘోష్ కొత్తగా నిర్మిస్తున్న ఓ కొత్త సీరియల్‌తో బుల్లితెరపై ఆరంగేట్రం చేస్తోంది రవీనా. బిమల్ మిత్రా నవల ఆధారంగా రూపొందుతున్న 'సాహిబ్ బీవీ ఔర్ గులాం' సీరియల్‌లో రవీనా టైటిల్ రోల్ పోషిస్తోంది. కలకత్తాలో మొత్తం షూటింగ్ పూర్తిచేయాలన్న సంకల్పంలో ఉన్నాడు ఘోష్. ఈ సీరియల్ త్వరలో సహారా టీవీలో ప్రసారం కానుంది.

కోపం తగ్గలేదా!" అడిగాడు.

"నువ్వు ఎక్కడకి వెళ్లావన్నది నాకు అనవసరం ప్రభూ! ప్రొద్దుట నేను బాత్‌రూమ్‌లోంచి వచ్చేసరికి నువ్వు వెళ్లిపోవడమన్నదే నాకు నచ్చలేదు" అంది చిరుకోపంగా నీలిమ.

"చూశావా! అపుడు నువ్వడిగింది ఇచ్చేస్తే మళ్లీ ఇలా నీ అంతట నువు అడిగేదానివా. అందుకే...నువ్వలా అడిగే అవకాశం ఇచ్చేందుకే కావాలని వెళ్లిపోయాను.

భార్యాభర్తల మధ్య ఆ బంధం ఇచ్చిన పూర్తి హక్కుని వినియోగించుకోవాల్సిన బాధ్యత కేవలం మగవాడి మీదే కాదు ఆడదాని మీద కూడా ఉంది" ఆమె కళ్లల్లోకి చూస్తూ అనంతభావాలు వెదుకుతూ అంటున్న అతనిని గాఢంగా హత్తుకుపోతూ అతని చెవి చిన్నగా కొరికి గుసగుసలాడుతున్నట్లు అంది నీలిమ.

"ప్రభూ! ఏమీ తెలియని నన్ను ఎన్నెన్నో తెలుసుకునేలా చేశావు. నువు భర్తగా లభించడం నా అదృష్టం"

"అది సరే గానీ నేను ఎక్కడకు వెళ్లానో అడగవా"

"అది నాకనవసరం. అవసరమైతే నువు నాతో చెప్పకుండా ఉండవు"

"నీకు తెలియకుండా నేను ఏమైనా తప్పు చేస్తే?"

"చెయ్యవు ప్రభూ! నాకా నమ్మకం ఉంది. తప్పులు చేసే లక్షణాలు ఉన్నవారు ఎదుటివారికి చెప్పేటందుకు అర్హులు కారు. ఒకరికి నేర్పే ప్రయత్నం చేసే వారు తప్పులు చేయరనే నా విశ్వాసం.

నీవల్ల ఏదైనా పొరపాటు జరిగితే మాత్రం నిన్ను సరిదిద్దడానికి ప్రయత్నిస్తాను. ఆ రోజు నువు నా మాట విని తీరాలి సరేనా"

"కచ్చితంగా. నాకు ఒకటే అర్థం కావడం లేదు. నువు నన్ను ఎపుడు 'మీరు' అని గౌరవిస్తావో, 'నువ్వు' అని పిలుస్తావో తెలియడం లేదు"

"ఓ అదా నువ్వంటే భయం వేసినపుడు 'మీరు' అని, ప్రేమ పొంగినపుడు 'నువ్వు' అని అంటాను"

"అవ్వదొంగా! అంటే ఇపుడు నా మీద నీకున్నదంతా లవ్వే అన్నమాట"

ఆమె ఇక అతన్ని మాట్లాడనివ్వలేదు.

★★★

సుమారు నెలా పదిహేను రోజుల తర్వాత.. అదే పానుపు మీద వారిద్దరూ.

"ప్రభూ నువ్వు నాకొక మాటిచ్చావు గుర్తుందా!"

"ఏ విషయంలో?"

"నీ వల్ల ఒక పొరపాటు జరిగితే సరిదిద్దుకుంటానని చెప్పావే ఆ విషయంలో. ఆ రోజు నువ్వు ఎక్కడికి వెళ్లావో నాకు తెలిసిపోయింది"

"ఎలా?"

"ఎంతమందిలో ఉన్నా ఆడది తన భర్తను గుర్తిస్తుంది. మీరు టీవీ సీరియల్‌లో ధరించిన 'కాటికాపరి' పాత్రను నేను చూశాను"

ప్రభాస్ ఉలిక్కిపడ్డాడు.

"నీలూ నిజంగా!"

"అవును! భర్త అయినా సరే మీ డైరీ చదివే అలవాటు నాకు లేదు. కానీ నేను చూసింది నిజమే అని కన్ఫర్మ్ చేసుకోవడానికి మీ డైరీ చదివాను మీ అనుమతి లేకుండా.

నన్ను క్షమించండి. అయితే మిమ్మల్ని కోరేది ఒక్కటే. మీరు అలాంటిపాత్రలు దయచేసి చెయ్యవద్దు. ఎ.పి.గ్రిడ్‌లో ఎలక్ట్రికల్ చీఫ్ ఎ.ఇగా పని చేస్తూ సుమారు యాభై వేలు జీతం తెచ్చుకుంటున్న మీరు అలాంటి చిన్నా చితక పాత్రలు చెయ్యడం నాకిష్టం లేదు. ఓ అయిదు లక్షలు ఎవరైనా డైరెక్టర్‌కు ఇచ్చి మీరు ఓ ఫుల్ పిక్చర్ హీరోగా నటించి ఆ తర్వాత మానేయండి. అలా మీ కళాతృష్ణ తీర్చుకోండి.

గతిలేక ఎవరినో కాకా పట్టి ఏదో నటించామన్న పేరుకు నటించే పాత్రలు దయచేసి మీరు చెయ్యొద్దు. ఆ టీవీ సీరియల్ నిర్మాత మిమ్మల్ని 'శివ' అన్నయ్య ద్వారా ఎంపిక చేశాడని కూడా చదివాను.

దయచేసి ఇంకెప్పుడూ అలాంటి పొరపాటు చెయ్యనని నాకు మాట ఇవ్వండి. మీ స్థాయికి మీరు వేసిన పాత్ర 'దురద' తీర్చుకోవడానికి వేశాడంటారు గానీ, కళాతృష్ణ అని ఎవరూ అనుకోరు. చెప్పండి. నేనిలా అడగటం పొరపాటని మీరు భావిస్తే ఆపైన మీ ఇష్టం"

"నీలూ! నన్ను క్షమించు. నీతో నిజం చెప్తే ఆ రోజే ఇలా అంటావని భయపడ్డాను. ఒక్క పావు గంట పాత్ర కోసం అక్కడ నేనెంత హీనంగా చూడబడ్డానో నాకు తెలుసు. తీరా మేకప్ వేశాక కాదనలేకపోయాను.

ఇంకెప్పుడూ అలాంటి పొరపాటు చేయను. ఈ పొరపాటుకి నువ్వే శిక్ష వేసినా భరిస్తాను" అన్నాడతను నిజాయితీగా.

"నాచేత తప్పు చేయించడమే మీకు నేను విధించే శిక్ష!" అర్థోక్తిగా అన్న నీలిమ మాటలలోని భావాన్ని అర్థం చేస్తున్న ప్రభాస్ మరికంత ఆలస్యం చెయ్యనే లేదు.

★

